
# నీళ్లకు మృత్యువుకు మధ్య కన్నీళ్లు

## కేతు బుచ్చిరెడ్డి

### కథ వెనుక కథ



84లో ఆంధ్రభూమి జన్మదిన సంచికకథల పోటీలో నా కథ ముత్యాలు—రత్నాలుకు ద్వితీయ బహుమతినిచ్చి ప్రోత్సహించారు ఆంధ్రభూమి ఎడిటర్. ఆ ఉత్సాహం ఊపిరితో ఆ ఊపుతో అదే పేరున కథల సంపుటి రావడానికి కారణమైంది. అందుకు వారికి కృతజ్ఞతలు. రచయితగా సాధించిన సంతృప్తి.

నా సాహిత్య శరీరానికి కవిత కథ రెండు కళ్లు. ఈ కళ్లతో లోకాన్ని చూడాలని, నా వృత్తిని ప్రవృత్తిని సరిచూసుకోవాలన్ని ఆకాంక్ష. కథలు కవితలు దాదాపు అన్ని పత్రికల్లో ప్రచురితం కడప రేడియో ప్రసారం. ఒకసారి నిండు వేసవిలో కుటుంబంతో సహా వేరే ఊరికి ప్రయాణించి నాలుగు రోజుల తర్వాత తిరిగి రావడం జరిగింది. మండే ఎండలకి గొంతు ఎండిపోయి మంచినీళ్ల కోసం ఇంట్లో వెదుకులాడి చివరికి కూజాలో బిందెలో అడుగున నాలుగురోజుల క్రిందటి చద్ది నీళ్లు కుళ్ళుకుళ్ళుగా ఉన్న నీళ్లు తాగవలసి వచ్చింది. ఎప్పుడొస్తుందో తెలియని కొళాయి అది. కార్చే కన్నీటిచుక్కల్ని కూజాల్లో బిందెల్లో గంటల తరబడి కాచుకొని కూచుని పట్టి పదిల పరచుకోవడం. డబ్బయినా అప్పు పుడుతుంది కాని నీళ్లు అడిగి లేవ నిపించుకునే పరిస్థితి. ఎక్కడ చూసినా మంచినీటికి కటకట. మైళ్లకొద్దీ మంచినీళ్లకు వెళ్లవలసిన ఊళ్ళు. రోజూ వర్షంకోసం నిరాశగా ఆకాశం వంకచూసే కళ్లు. ఎండిపోయిన చెట్టుకొమ్మపై కూర్చుని దాహంతో గొంతు ఎండిపోయే వరకు దీనంగా అరిచే కాకి.

అక్షరక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం మొదటిది. కాని ఇది 'అనంతపూర్' ఆంధ్రప్రదేశ్ పటంలో అన్నిటికన్నా అడుగున ఉంది. తనపైనున్న జిల్లాలవైపు దీనంగా చూస్తున్నట్లు ఉంటుంది. ప్రాణాధారమైన గాలి, నీరు, ఆహారం కలుషితం కల్తీ అయిపోవడం కరువయిపోవడం— ప్రాణం ఆరోగ్యం పణంగా పెట్టి సాధిస్తున్న అభివృద్ధికి బాధ, భయం ఒకవైపు. ఇదీ పరిస్థితి. ఇదే ప్రేరణ. ఈ నేపథ్యంలో నాలో జరిగిన అంతర్మథనానికి అక్షరరూపం ఈ కథ.

డా. కేతు బుచ్చిరెడ్డి

ఆ రోహిణికార్తె మిట్ట మధ్యాహ్నపు ఎండలు రోళ్ళు రాళ్ళు పగులగొట్టి నోళ్ళు తెరుచుకునేట్లు చేస్తున్నాయ్.

అదొక ప్రభుత్వ ఆస్పత్రి. అందులో పని చేసే డాక్టరుకి కాంపౌండరుకీ, వార్డు బాయికి క్వార్టర్లున్నాయి ఆ ఆస్పత్రి ఆవరణలోనే. అన్నీ ప్రక్కప్రక్కనే కనుచూపు మేరలోనే కాలికి నాలుగు అడుగుల దూరంలోనే.

పాతాళంలో నీళ్ళనయినా పీల్చగల సర్కారు కంచెముళ్ళ చెట్లు తప్ప మిగత చెట్లన్నీ ఎండిన కన్నీళ్లలా ఆకులురాలుస్తున్నాయ్. కాకి ఒకటి ఎండిన కుంకుడు చెట్టుపై కూచుని నీరులేక నీడలేక దీనంగా అరుస్తోంది. అరిస్తే నోరు ఆరుకుపోయి ఇంకా దప్పిక ఎక్కువవుతుందని తెలియని కాకి అరుస్తోంది. తన పూర్వుల కథ తెలిసిన కాకి వృథాగా కుండలోని సగం నీళ్ళ కోసం వెతకలేదు. లాభం లేదని తెలిసి ముక్కుతో కుండలో రాళ్ళు వేసి నీళ్ళు పైకొస్తే తాగొచ్చని తమ జాతికి తెల్సిన కథకూ విఫలమయినందుకు కడుపు మండి ఇంకా అరుస్తోంది. రాయలసీమలో రాళ్ళు తప్ప నీళ్ళు లేనందుకు.

కాకి అరుపు వింటూ కిటికీ లోంచి చూస్తున్నాడు డాక్టరు విజయ్ మోహన్. కిటికీలోంచి వస్తున్న ఎండ వడగాలి కాకి గోల భరించరానివిగా ఉన్నాయి. కిటికీ రెక్కలు మూశాడు. అయినా కాకి దిక్కులేని ఏడుపు దిక్కులు తూట్లు పొడిచే ఏడుపు వినిపిస్తూనే ఉంది. తలుపు తెరచి బయట అరుగుమీద కూర్చున్న వాటర్‌మన్ రామయ్యని పిల్చాడు. నీళ్ళు లేవు. వాటర్‌మన్ పోస్టు ఉంది. నవ్వుకున్నాడు డాక్టర్. నీళ్ళు కావాలంటూ స్టెయిన్‌లెస్ స్టీలు చెంబు రామయ్య చేతిలో పెట్టాడు.

'నాల్రోజుల్నుండి పంపు రాలేదు. నీళ్ళు లేవయ్యా. రెండ్రోజులేమో పైపులు పగిలిపోయినాయి, రిపేర్ అన్నారు. ఇపుడేమో తడికలేట్లోనే నీళ్ళు లేవంటయ్యా. నేను యాడ్నుంచి తేనయ్యా' రామయ్య సమాధానం నిస్సహాయతతో కూడినదైనా ఎదురు తిరిగినట్లుంది.


"నేను చెప్పానని కాంపౌండరింటికి పోయి, తే" ఎక్కువ మాట్లాడితే నోరుఆరుకపోయి దప్పిక జాస్తి అవుతుందని మాటలు పొదుపుగా వాడుతున్నాడు డాక్టరు.

స్టీలు చెంబు చేతిలో పట్టుకుని కాంపౌండరు చలపతి ఇంటికి బయల్దేరాడు రామయ్య. వచ్చిన పని చెప్పాడు. కాంపౌండరు భార్య గంగమ్మ లోపల్నుండే మొగుడుకి సైగలతో చెప్ప ప్రయత్నించి లాభం లేదని



తెలుసుకొని మొగుడెక్కడ నీళ్ళున్నాయంటాడో నని ఆదరాబాదరాగా తలుపు దగ్గరికి వచ్చి భర్త కంటే ముందుగా "నీళ్ళు లేవు రామయ్య నాల్రోజుల్నుంచి లేవుగదా. ఉండేటివి ఊడ్చుకొని ఇపుడే మా ఆయన నేను తాగేసినాము. రేదినమన్నా నీళ్ళొస్తాయని ఎదురు చూస్తుండాము" అంది గంగమ్మ.

వెనక్కి వెళ్ళబోతున్న రామయ్యని ఆపి భార్యను లోపలకి తీసుకుపోయి "డాక్టరు దగ్గర నేను పని చేస్తున్నాను. పై అధికారి దగ్గర తెలుసుకొని మసలుకోవాల. మంచి చేసుకోవాల. మంచి నీళ్ళియ్యవే. డాక్టరుగారికి నాకు తెలుసు. ఏ కుండలోనో అడుగున దాచి పెట్టి ఉంటావు. ఒక చెంబు నీళ్ళు ఇచ్చి పంపవే. డాక్టరు దగ్గర మనకు ఎప్పుడైనా మేలు జరుగుతుంది. కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమలాడాడు చలపతి. మూతి ముప్పై వంకరలు తిప్పి కోపంతో ధభా గుభా పాత్రలు కుండలు కూజాలు శబ్దం చేసి ఎక్కడ్నుండో పుట్టించినట్లు స్టీలుచెంబుతో నీళ్ళు తెచ్చి చలపతి చేతిలో పెట్టింది. ఆమె అమృతం తెస్తున్న మోహినిలా తన పాలిట గంగమ్మ తల్లిలా అనిపించింది చలపతికి.



తృప్తిగా నిట్టూరుస్తూ నీళ్ళ చెంబు రామయ్య చేతిలో పెట్టాడు చలపతి.

రామయ్య నీళ్ళు తెస్తూ డాక్టరు ఇంటి చుట్టూ ఉన్న సర్కారు ముళ్ళ కంచె చాటున తీర్థంలా దోసిట్లో నీళ్ళు పోసుకుని దొంగ చాటుగా నాలుగు గుక్కలుతాగాడు. ప్రాణం లేచి వచ్చినట్లయింది రామయ్యకి.

అమృతంలా అతి జాగ్రత్తగా అందుకున్నాడు నీళ్ళ చెంబుని డాక్టరు విజయమోహన్. "రామయ్య నిజంగా నువ్విప్పుడు వాటర్ మన్ వే. మనసులోనే అభినందించాడు. చెంబు కొంచెం వెలితిగా ఉన్నందుకు అనుమానిస్తూ అడిగాడు డాక్టర్.

"అల్లకే నీళ్ళు లేవయ్యా మీ మాట కాదన్లేక ఉన్న నీళ్లిచ్చినారు" రామయ్య వినయంగా మాట్లాడుతున్నా నిష్ఠురత ధ్వనించింది.

తలుపుదగ్గరే కొంచెం మంచినీళ్ళు తాగి మిగతావి భార్యా పిల్లలకిచ్చాడు. జాగ్రత్తగా సర్దుకుని తాగమని చెప్పి మంచినీళ్ళ కోసం కాంపౌండరు దగ్గర తను అధికార దుర్వినియోగం చేశానా అని అనుమానం వచ్చి మౌనంగా బాధపడ్డాడు డాక్టర్.

మధ్యాహ్నం రెండు గంటల సమయం. ఎండ తీవ్రత తగ్గలేదు. నేలపై నిప్పులు చెరుగుతున్నాడు సూర్యుడు. కరువులో అధిక మాసంలా నీళ్ళ కరువులో దప్పిక జాస్తి. కాంపౌండరు చలపతి భార్య గంగమ్మని మంచినీళ్ళ కోసం అడిగాడు. తాడెత్తు లేచి "ఉన్న నీళ్లు మీ డాక్టరయ్యకు పోస్తి. మళ్ళా నీళ్ళడిగితే నేనేడతేను" అంది ఆమె.

"వార్డు బాయి శంకరయ్య ఇంటికి పోయి అడుగు. నేను చెప్పినా అన్చెప్పు. శానా దప్పికయితాందే" అన్నాడు చలపతి. అయిష్టంగానే బయలుదేరింది గంగమ్మ నీళ్ళకి శంకరయ్య ఇంటికి!

గంగమ్మ చేతిలో చెంబు చూసి అదిరిపడింది వార్డు బాయి భార్య గౌరి! కాంపౌండరు భార్య కాబట్టి మర్యాద చేసి కూచోమన్నారు వార్డు బాయి శంకరయ్య.

నీళ్ళకొచ్చింది కాబట్టి మర్యాద చేయలేకపోయింది గౌరి. మొగుడు బలవంతపెట్టాడు నీళ్ళివ్వమని. అడుగున కూజాలో నీళ్ళన్నీ చెంబులోకి వంచింది. నల్ల చీమలు మట్టి ముక్కలు ముక్కలుగా నీళ్ళలో తేలియాడుతున్నాయి. గుడ్డతో వడగట్టి ఉన్న నీళ్లు గంగమ్మ చేతికిచ్చింది గౌరి. సంతోషంగా వెళ్ళింది చెంబు నీళ్ళతో గంగమ్మ!!

కుక్కి మంచంలో కూలబడింది కొడుకు రవి ప్రక్కన గౌరి. భార్యకు నచ్చచెప్పడానికి ఓదార్చటానికి గౌరి ప్రక్కన చేరాడు శంకరయ్య. తపోనగర్‌కు పోయి నీళ్ళు తెస్తానని మాట ఇచ్చి బిందె టవలు తీసుకొని సైకిల్లో బయలు దేరాడు.

ప్రక్కన పడుకొన్న రెండేళ్ళ కొడుకు రవి భళ్లున వాంతి చేసుకున్నాడు. గుడ్డతో మూతి తుడిచింది గౌరి. జోకొట్టింది నిద్రపొమ్మని. నిద్రపోకుండా అటూ ఇటూ కదులుతున్నాడు. కొంతసేపటికి పెద్దగా పలుచగా విరేచనం అయింది. గౌరి భయపడింది. వెంటనే డాక్టరు విజయమోహన్ ఇంటికి బయల్దేరింది కొడుకుని చంకనేసుకుని.

డాక్టరింటి నీడలో బయట నిల్చున్న రామయ్యకు విషయం చెప్పింది గౌరి.

డాక్టరు పిల్లవాణ్ణి పరీక్ష చేసి ఇంజక్షన్ చేసి మాత్రలిచ్చాడు. పిల్లవాడికి జ్వరం ఎక్కువ ఉంది. వాంతులు, విరేచనాలు అవుతున్నాయి. పైగా మండుతున్న ఎండలు నీళ్ళతో తడిపిన గుడ్డతో వళ్ళంతా తుడిచి, నొసటిపై తడిపిన గుడ్డ వెయ్యమన్నాడు. చారెడు పంచదార చిటికెడు ఉప్పు ఒక చెంబు నీళ్ళలో కలిపి తయారు చేసుకుని బాగా తాపాలి. లేకపోతే ప్రమాదం చెప్పాడు డాక్టరు.

నమస్కారం చెప్పి ఇంటి ముఖం పట్టింది గౌరి.

ఇల్లంతా వెతికినా ఒక్క చుక్క నీళ్ళు లేవు మాత్ర వేద్దామంటే. కాంపౌండరు భార్య గంగమ్మ ఇంటికి బయల్దేరింది నీళ్ళ కోసం. చేతిలో చెంబు చూస్తూనే గంగమ్మ ఎంతలా మండిపడింది. నీళ్ళివ్వకపోగా మాటలంది. ఒక చెంబు నీళ్ళిస్తావో లేదా అప్పులాడి మాదిరి వెంటనే వసూలు చేయడానికొచ్చావు. ఉన్న కొంచెం నీళ్ళు డాక్టరయ్యకు ఇవ్వబట్టి నిన్న అడుక్కోవాల్సొచ్చింది. సాయంత్రం ఎక్కడో ఒక చోట తెచ్చి ఇస్తాం లేమ్మా నీ నీళ్ళు" సాగదీస్తు అంది గంగమ్మ గౌరితో.

"అప్పులిచ్చి అప్పులు వసూలు చేసుకుంటున్నారు" అని శ్లేషతో చమత్కరించేవాడే ప్రక్కన కవిశేఖరుడుంటే.

మాడరన్ గంగ గౌరి సంవాదనకు మంచి స్ఫూర్తి అనుకునేవాడు ఆ ప్రక్కన యువ కవి ఉంటే.

నీళ్ళిచ్చి నిష్ఠురాలుపొందింది గౌరి. పైగా తనేమో వార్డు బాయి భార్య అందుకని తాను కాంపౌండరుభార్య గంగమ్మకు లోకువ

కొడుకును కొంచెం సేపు జోకొట్టింది. మళ్ళీ విరేచనం చేసుకున్నాడు. గుడ్డతో తుడిచి బయట పెట్టింది గౌరి. నీరసంగా కళ్ళు మూసుకుంటున్నాడు రవి.

తలుపు దగ్గరకు వేసి చెప్పులైనా వేసుకోకుండా హడావుడిగా నీళ్ళ కోసం చెంబు తీసుకొని వివేకనగర్‌లోకి దాదాపు పరిగెత్తినట్లుగా నడిచింది గౌరి.

ఎక్కిన గడప, దిగిన గడపే కాని నీళ్ళు దొరకలేదు. పిల్లవాడి పరిస్థితి చెప్పి అడిగింది.

నీళ్ళు అడిగితే లేవంటే పాపం అంటుకుంటుందని సెంటిమెంటు మీద దెబ్బ కొట్టి నీళ్ళు సంపాదించాలని చూస్తున్నావా గౌరమ్మతల్లీ" అన్నవాళ్ళు లేకపోలేదు.

ఆస్పత్రి ప్రక్కనున్న ఇళ్ళే అవన్నీ. చాలా మంది ఆ చుట్టు ప్రక్కలవాళ్ళంతా ఆ ఆస్పత్రికి వచ్చి గౌరి మొగుడు దగ్గర కట్టు కట్టించుకునే వాళ్ళే. కాని ఒక్కళ్ళు నీళ్ళు ఇవ్వనందుకు బాధపడింది గౌరి. వీధి వీధి తిరిగింది.

ఎండిన బోర్లు, చెడిన బోర్లు, నోర్లు తెరుచుకుని మోరపైకెత్తి దాహం కోసం అరుస్తున్న ఎద్దుల్లా ఉన్నాయి. వీధి కుళాయిలు ఎండిపోయి ఏడ్చి ఏడ్చి కన్నీరింకి పోయిన కళ్ళలా ఉన్నాయి. కొళాయిల దగ్గర వరుసగా పెట్టిన మట్టి బానలు, కుండలు, కూజాలు ప్లాస్టిక్ బిందెలు బకెట్లు ఉన్నాయి. నీళ్ళ కోసం దోసిలి పట్టి దీనంగా ముఖం పెట్టి క్యూలో ఉన్న మనుష్యుల్లా నీళ్ళ కోసం జరిగిన ఘోరాలకు గుర్తులుగా పగిలిన గాజులు చినిగిన గుడ్డ పేలికలు, ఎండిన ఎంగిళ్ళు కారి ఎండిపోయి నల్లగా రాళ్ళపై చిమ్మిన రక్తపు మరకలు ఎవరూ ములాజాలకు, మొహమటాలకు పోరు. అందరికీ నీళ్ళు కావాలి చాలీ చాలని నీళ్ళు!

ఆంధ్రభూమి అందించే మరో వెరైటీ సీరియల్
పయనమయే ప్రియతమా
ఆంధ్రభూమి అందించే మరో వెరైటీ సీరియల్
పయనమయే ప్రియతమా



### పాయసం

"మీనాక్షిగారూ మీరు వండిన పాయసం మహా భేషుగ్గా వుంది" ప్రశంసించాడు రామారావు.

"చూడండి రావుగారు, మా ఆవిడ వండింది పాయసం కాదు మైసూర్‌పాకం. మీరు పొరబడ్డారు లాగుంది" చల్లగా చెప్పాడు మీనాక్షి భర్త.

— కె.సురేఖ
(హైదరాబాద్)

"ఎక్కడైనా బావగాని వంగతోట కాడ కాదు" అన్నది పాత సామెత. "ఎక్కడైనా బావగాని కొళాయి నీళ్ళకాడ కాదు అన్నది కొత్త సామెత.

ఆ నీళ్ళ సామెతకు నీళ్ళు పోసి ఊపిరి పోసి స్ఫూర్తి నిచ్చిన తీవ్ర నీటి ఎద్దడికి కన్నీళ్ళ అభినందన!

చట్టి చేతుల్తో తిరిగొచ్చిన గౌరి కొడుకుపై చేయి వేసి చూసింది. ఎండలో బండలా కారిపోతోంది ఒళ్ళు.

"అ...మ్మా... నీ..ళు" లోతైన నీళ్ళు లేని బావి లోంచి వచ్చిన రవి మాటలు వినిపించకున్న పెదిలో ఎండి, కరుడు గట్టిన నాలుకను చూపించాడు. తల్లిమనస్సు తల్లడిల్లింది. ఆమె కాళ్ళు నిలవలేదు. దూరమైనా కొత్త వాళ్ళయినా నీళ్ళ సాయం చేస్తారనే ఆశతో పద్మావతీ నగరుకు బయల్దేరింది. చెంబును చూసి భయపడి నీళ్ళివ్వరని ఈసారి గ్లాసు చేతిలో పట్టుకుంది.

ఎంత వచ్చినా పులుపు చావలేదన్నట్లు సాయంత్రం నాలుగు గంటలయినా ఎండ తీవ్రత తగ్గలేదు. ఇంటింటికి వెళ్ళి గ్లాసు చూపి పిల్లవాడి పరిస్థితి చెప్పి నీళ్ళడిగి లేవనిపించుకుంది గౌరి. వీధివీధి వదలి పెట్టకుండా తిరిగింది. అమ్మా అమ్మామీ సంపద అడగలేదు. మీ సిరులు అడగలేదు. కొంచెం మంచి నీళ్ళమ్మా పిల్లాడికి. అమ్మా దీనంగా దీనాతి దీనంగా అడిగింది గౌరి. నీళ్ళ కరువు వాళ్ళను కఠిన శిలను చేసింది. వాళ్ళ మనసులు కరిగి నీరు కారలేదు.

గౌరికి కళ్ళు మండుతున్నాయి. ఎర్రగా ఉన్నాయి. చెప్పుల్లేని కాళ్ళు బొబ్బలెక్కుతున్నాయి. నాలుక ఆరుకపోతోంది. ఎవర్ని ఏమి అన్నా నీళ్ళు రా(ల)వు. తన నాలుక ఆరిపోయి దప్పి జాస్తి అవుతుంది తప్ప ప్రయోజనం లేదని తెలిసి ఊరుకుండిపోయింది.

# ఆంధ్రభూమి గాంధి టెక్స్ కాటన్ శారీస్



## 8వ వారం విజేతలు

1. బి.ఇందిర (ధవళేశ్వరం), 2. ఎస్.విమలాదేవి (అనపర్తి),3. సి.విజయలక్ష్మి (మద్రాసు), 4. ఇ.అనూరాధ (కరీంనగర్), 5. శ్రీమతి కె.లలితాబాయి (సికింద్రాబాద్), 6. జి.లక్ష్మిశ్రీ (విజయవాడ), 7. ఎ.కళ్యాణి (జనగాం), 8. పి.లక్ష్మిశ్యామల (విశాఖపట్నం), 9.ఎం.నీరజ (పాల్వంచ), 10. ఎం.సరోజిని (అన్నంభొట్ల వారి పాలెం)

## 8వ వారం సొల్యూషన్

1. ఓపిక 2. సంసారం 3. మగువ 4. షికార్లు 5. బట్టలు 6. ప్రేమించి 7. తృప్తి 8. రాజకీయాలు 9. విజ్ఞానం 10. ఆరోగ్యం

విజేతలందరికీ గాంధీటెక్స్ కాటన్ శారీస్ పంపించాము.

9వ వారం ఫలితాలు వచ్చేవారం

## 8వ వారం ఫలితం

ఆంధ్రభూమి గాంధీ టెక్స్ కాటన్ శారీస్ 8వ వారం బహుమతులను రచయిత్రి శారదా అశోక్‌వర్ధన్, పాఠకురాలు రాజేశ్వరి నిర్ణయించారు.

బహుమతికి అర్హమైన ఆల్‌కరెక్ట్ కూపన్‌లు 78 వచ్చాయి. అందులో కాప్షన్ బాగున్న పది మందిని విజేతలుగా ఎన్నుకున్నారు.

ఫోటో: మధు ఫోటో స్టూడియో, బాలానగర్.

నాలిలో వంసం లేదు. ఉన్న గారే ఉడికెక్కిపోతోంది. చీర కొంగుతో చెమట తుడుచుకొంది గౌరి. వడ దెబ్బతో శోష వచ్చినట్లయింది. నింపాదిగా నడుస్తోంది.

దారిలో నిలొద్దామన్నా ఎక్కడాన్నా నీడనిచ్చే చెట్టే లేదు. నీళ్ళివ్వని మనుషుల్లా నీడనివ్వలేని చెట్లు! ఆ చెట్ల నానుకొని బక్కచిక్కిన ఆవులూ మోరలుపైకెత్తి అరుస్తున్నాయి. దేవుడికి మొరపెట్టుకుంటున్నట్లు మనిషికి చెప్తున్నా లాభం లేనట్లు. ఎండిన డొక్కలతో నీరులేక, నీడలేక, మేతలేక కబేళాల కడుపు నింపడానికి లారీలెక్కి నగరాలకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్న ఆవులు పాలిచ్చి, ఎరువిచ్చి చివరికి తమ శరీరాలను కూడా ఇవ్వడానికి సిద్ధపడి నోరు విప్పి ఎదురు చెప్పలేని ఆవులు గాంధీ మహాత్ములు, ఏసుక్రీస్తులు!

నడుస్తూ లేస్తున్నట్లు అవస్థపడుతూ ఎలాగో ఇల్లు చేరి గ్లాసు పక్క పడేసి కొడుకు పక్కన మంచంలో కూచుని ఒక్కసారి నుదుటి నిమిరింది గౌరి. కాలిన పెనంలా ఉంది. కళ్ళు మూస్తూ తెరుస్తున్నాడు రవి. కడుపు లోపలికి పోయింది. కళ్ళు గుంటలు పడ్డాయి. మళ్ళీ వాంతి విరేచనం అయింది. గుడ్డతో తుడిచి బయట పెట్టింది. తనకేం. చేయడానికి తోచటం లేదు. సమయానికి మొగుడు కూడా ఇంటి దగ్గర లేదు. తపోనగర్‌కు నీళ్ళ కోసం పోయినవాడు అంత దూరం ఎంత మంది జనం!! అసలు నీళ్ళుదొరికాయో లేదో ఎప్పుడొస్తాడో ఏమో కన్న కొడుక్కి మాత్ర వేసే దానికి దప్పిక తీర్చడానికి నీళ్ళు కూడా ఇవ్వుకోలేని దౌర్భాగ్యురాలిని ఆలోచించుకుంటూ అనుకుంటూ కన్నీళ్ళు పెట్టింది. రవి ఎండిన నాలుకతో ఆరిన పెదవులు నాకుతున్నాడు.

మెరుపులా ఆలోచనవచ్చి గూట్లోని ఉగ్గు గిన్నె తెచ్చింది గౌరి. కళ్ళ ముందు కొడుకు పరిస్థితికి ఏడ్చింది. కడుపు మండింది. ఆ మంటకు కడుపుపైన ఉన్న గుండెలో రక్తం ఆవిరై కళ్ళల్లో బాష్పీభవనం చెంది బొట్లు బొట్లుగా రాలాయి. ఏడ్చింది! ఏడ్చింది!! ఏడ్చింది!!! రాలుతున్న కన్నీళ్ళను ఉగ్గు గిన్నెలో పట్టి మాత్రను అందులో వేసి సాది కొడుకు నోట్లోపోసింది. తన కన్నీళ్ళే కొడుక్కి నీళ్ళు గతి అయినందుకు ఏడ్చింది. కన్నీళ్ళే కొడుక్కి ఉగ్గు అయినందుకు దుఃఖం పొంగిపొర్లి వచ్చింది. మళ్ళీ కన్నీళ్ళు పెట్టుకుంది. ఉగ్గు గిన్నెలో కన్నీళ్ళు పట్టి ముక్క ముక్కగా కొడుకు నోటపోసింది. నాలుక అందించాడు. కొంత గొంతులోకి పోయింది. కొంత మాత్ర రంగుతో పసుపు పచ్చగా బయటికి వచ్చింది. గుటక వేశాడు. గుడ్లు తేలేశాడు. తల పక్కకు వాల్చేశాడు.

తల్లి కన్నీళ్ళు కొడుక్కి తులసి తీర్థం అయింది.

"నాయనా రవి" అంటూ కొడుకు శవంపైపడిపోయింది గౌరి. కడుపు చీల్చుకుని గుండె కొండల్ని ఎక్కి నోటి లోయల్ని దాటి బయటకు వచ్చాయి ఆ మాటలు.

ఆశ హరించుకుపోయింది. నోరు ఆరుకుపోయినా శక్తినంతా కూడగట్టుకొని తన దుస్థితిని కొడుకు పరిస్థితిని కనిపించని దేవుణ్ణే ఎప్పుడో ఎలక్షన్లకు తప్ప కనిపించని ప్రజా ప్రతినిధుల్ని వాళ్ళ విధుల్ని అహంకారమే అలంకారంగా ఉన్న కొందరు అధికారుల్ని అర్థించింది, తిట్టింది, శపించింది, ఆక్రోశించింది. మాటలకు శక్తి ఉంటే ఈటెల్లా నాటుతాయని ఆశించింది, శపించింది.

ఆరని కుంపటిలా వేడిగా ఉంది, ఉడికిపోతోంది. కొడుకు మీద పడిపోయిన గౌరి శరీరం కాదు గౌరి శవం.

పడమట దిక్కున కుంగుతున్నా పొడుస్తున్నట్లు కణకణ మండే ఎర్రని నిప్పులు కుప్ప పోసినట్లున్నాడు సూర్యుడు!

*